అన్నా...నేను మీకు అండగా ఉంటానని
భరోసా ఇచ్చిన నారా లోకేష్
మంత్రి నారా లోకేషను కలిసిన మాలేపాటి

కావలి,సెప్టెంబరు 19 ప్రభాతవార్త అన్నా ! మాలేపాటి నేను మీకు అండగా వుంటా, పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తా అంటూ మంత్రి నారా లోకేష్ భరోసాతో కూడిన హామీ ఇచ్చారు. విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై మాలేపాటి సుదీర్ఘంగా చర్చించారు. ఇక్కడి పరిస్థితుల్ని నారా లోకేష్‌కు సవివరంగా వివరించారు. అనంతరం అన్నా మాలేపాటి నీకు నేను అండగా వుంటానని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని మంత్రి లోకేష్ భరోసాతో కూడిన హామీ ఇచ్చినట్లు మాలేపాటి తెలిపారు. మంత్రి నారా లోకేష్‌తో మాలేపాటి, మన్నవల చర్చలు కావలి టిడిపిలో చర్చనీయాంశానికి దారితీశాయి. వారితో పాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కృష్ణయ్యను సన్మానించిన బీద రవిచంద్ర

నెల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్‌గా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్యని విజయవాడలోని ప్రభుత్వ అతిథిగృహంలో గురువారం కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావులు.

మంత్రి రామానాయుడుని కలిసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి

కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలు మంత్రి రామానాయుడుని కలిశారు. కావలి నియోజకవర్గంలోని సాగునీటి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన రాష్ట్ర నేతలను సత్కరించి నూనె మల్లిఖార్జునయాదవ్

నెల్లూరు,సెప్టెంబరు19 ప్రభాత వార్త-విద్య గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాయంలో ఆ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలను జనసేన పార్టీ జిల్లా కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలు కప్పి, ప్రత్యేకంగా తయారు చేయించిన కూరగాయల బహుమతులుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు ప్రజా దరణ పొందిన నేత అందరి మన్ననలు అందుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తమ పార్టీ జనసేనలో చేరటం సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ అధినేత,రాష్ట్ర డిప్యూటీసిఎం పవన్‌కళ్యాణ్ పై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. భవిష్యత్ తమదేనని బావించిన అనేకమంది నేతలు, నాయకులు తమ పార్టీలో చేరటం జరుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి సంపూర్ణంగా జనసేనతోనే ఉంటుందని తెలిపారు. తమ నాయకులు వేములపాటి అజయ్ కుమార్ సాదర్యంలో జిల్లాలోపార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్నీ చర్యలుతీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాయర్ శ్రీరామ్, సుందరరామిరెడ్డి, చిట్టమూరి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,ప్రసాద్, కాశీ , మునిగిరీష్, జమీర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు సబ్‌కలెక్టర్‌ను కలిసిన న్యాయవాది సాయిప్రసాద్

కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాత వార్త కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమణి శ్రీపూజను జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ,ఎస్టీ కాలనీలలో పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరారు. వర్షాకాలంలో వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండలాల పరిధిలోని విఆర్వోలు, సెక్రటరీలకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్‌రెడ్డి, కరణం అరవింద్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డిలు పాల్గొన్నారు.

సంగం పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్‌పి

సంగం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త సంగం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ ఆకస్మికంగా తనీఖి చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. అక్కడ సిబ్బంది వారి పనితీరుపై ఆరా తీశారు. పెండింగ్ కేసులు, కేసు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వేమిరెడ్డి సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టండి

భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి
వేగంగా అనుమతులు ఇవ్వాలి
పక్కాగా క్లస్టర్ డెవలప్మెంటు ప్రోగ్రాం అమలు
లబ్ధిదారులకు పిఎంఈజిపి రుణాలు అందించేలా చర్యలు
జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ తదితర సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. యూనిట్ల విస్తరణ, మరోక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్ ప్రింటింగ్, నోట్ బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రియల్ బోర్డు, జిల్లా పరిశ్రమల ఏంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషణర్ సూర్యతేజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జడ్ఎం శేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపాధి కల్పనా అధికారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జిల్లాలోని వృద్ధి కారకాలను (గ్రోత్ ఇంజన్లను) గుర్తించి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్, 2047ను అక్టోబర్ 15 లోపు తయారు చేయాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ పై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ వీక్షణ సమావేశంనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జిల్లాకు సంబంధించిన ముఖ్యమైన రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, టెంపుల్ టూరిజం మొదలైన వృద్ధి చోదకాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ జరిగే పోర్టులు, విస్తారమైన తీరప్రాంతం సొంతమైన నెల్లూరు జిల్లాలో ఆక్వా పరిశ్రమలను డాక్యుమెంట్‌లో చోటు కల్పించాలన్నారు. స్థిరమైన సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు సృష్టించటం తద్వారా ఉపాధి అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతం హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ఆయా వివరాలను డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. అదే విధంగా వ్యవసాయంలో ఆధునిక యంత్రాల ఉపయోగం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ వృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు విజన్ డాక్యుమెంట్‌లో చేర్చాలన్నారు. అన్ని శాఖల అధికారులు విధిగా నివేదికలు తయారు చేసి జిల్లా ప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు. ఈ సమావేశంకు జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి రాజు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు అపవిత్రంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని బిజేపి డిమాండ్

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో వైసిపి ప్రభుత్వ హయాంలో పశువుల కళేబరాలచే ఉత్పత్తి అయ్యే కొవ్వులు కలపడం హిందూ ధర్మానికి ద్రోహం చేసినట్లేనని ఈ ఘాతుకానికి పాల్పడిన గత పాలకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు బిజేపి నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. బిజేపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనతో స్వామి వారి వారి భక్తుల విశ్వాసాలు దెబ్బతిన్నాయని తిరుమలలో అపవిత్రం జరగడం పై కోట్లాది మంది ఆందోళన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనతో సరిపెట్టకుండా ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి కల్తీ చేసిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చంద్రబాబు ప్రకటన దిగ్భ్రాంతి కలిగించింది మిడతల రమేష్ : గత నాలుగేళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు ఇస్తున్న లడ్డూలో నాసిరకం నెయ్యి వాడుతున్నారేమోనని భక్తులు ఫిర్యాదులు చేశారనిఅయినా టిటిడి స్పందించకపోవడం విచారకరమని బిజేపి నమామి గంగా రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల మనోవిశ్వాసాలపై దెబ్బకొట్టిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఈ సందర్భంగా ఆయన కోరారు. శ్రీ వారికి నిత్యం సమర్పించే ప్రసాదంలోనూ అపవిత్రత జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రకటనకే పరిమితం కాకుండా దర్యాప్తు జరిపి కఠినమైన కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా బిజేపి నేతలు డిమాండ్ చేశారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వరుని సన్నిదిలో లడ్డు తయారీలో పశువుల కళేబరాల ద్వారా కొవ్వును లడ్డుల్లో కలపడాన్ని జాతి ద్రోహంగా భావించి తక్షణం దోషులపై చర్యలు చేపట్టాలని బిజేపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జిల్లాలో బాధ్యత కలిగిన నేతలు, పలువురు పాల్గొన్నారు.

చెన్నైకు గంగ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కురుగోండ్ల

కండలేరుడ్యాం(రాపూరు),సెప్టంబరు19ప్రభాతవార్త మండలంలోని కండలేరు డ్యాం నుండి చెన్నై నగర వాసుల దాహర్తిని తీర్చే నిమిత్తం తెలుగుగంగ నీటిని గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ విడుదల చేశారు. కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ వద్ద పవర్ హౌస్ రెండవ యూనిట్ వద్ద ముందుగా గంగ జాలలకు ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పూజలు నిర్వహించారు. అనంతరం పంప్ హౌస్ రెండవ యూనిట్ నుండి బటన్ నొక్కి గంగ జాలలను సత్యసాయి గంగ కాలువలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కండలేరు జలాశయం నుండి ఇప్పటి వరకు 114 టీయంసీల నీటిని తాగునీటి అవసరాల నిమిత్తం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని,దీనిని క్రమేణా 2500 క్యూసెక్కులకు పెంచడం జరుగుతుందన్నారు. నెల్లూరు,తిరుపతి జిల్లాలోని రైతుల సాగునీటి అవసరాల కోసం అక్టోబర్ 1వ తేది నుండి కాలువకింద వున్న అన్ని చెరువులకు నీటి విడుదల చేస్తామన్నారు. కండలేరు జలాశయంలో 15.753 టీయంసీల నీరు నిల్వ వుందన్నారు. త్వరలో సోమశిల నుండి మరిన్ని జాలలను కండలేరుకు తీసుకువస్తామన్నారు. గత ప్రభుత్వం నీరు వున్నప్పటికి కండలేరులో నిటిని నిల్వ చేయడంలో విఫలం అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జలాశయాలలో నీటిని నిల్వ చేయడంపై దృష్టి పెట్టారన్నారు. కండలేరుకు రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రాజా నాయుడు వచ్చి పరిశీలించడం జరిగిందన్నారు. బిజెపి వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు మాట్లాడుతూ కండలేరు జలాశయంలో సర్వం కోల్పోయిన ఈ ప్రాంతంలోని పలు గ్రామాలలో సాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ గ్రామాలకు నీటిని అందించాలని కోరారు. అలాగే కండలేరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, జలాశయం వద్ద రోడ్లను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ మాట్లాడుతూ జలాశయం కింద వున్న గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీళ్ళు అందించేందుకు గతంలోనే ప్రణాళికలు రూపొందించామని, తిరిగి వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తామన్నారు. పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు గతంలోనే ప్రతిపాదనలు వున్నాయని ఈ నెలలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జిల్లాలో పర్యటించనున్నారని,వారి దృష్టికి కండలేరును పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేసే విషయాన్ని తీసుకెల్లి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ఎస్ఇ యం.వి.రమణా రెడ్డి, ఈ.ఈ.పి.విజయ కుమార్ రెడ్డి, డి.ఇ యం.విజయ రామి రెడ్డి, ఎఇ తిరుమలయ్య, రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, మండల టిడిపి కన్వినర్ దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ నాయకులు కొండ్లపూడి రాఘవ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, తిరుపతి పార్లమెంట్ వాణిజ్యవిభాగం నాయకుడు ప్రసాద్ నాయుడు,తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్,నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, రాపూరు పట్టణ పార్టీ ఆధ్యక్షుడు ఎందోటి కోటి, మండల కోఆప్షన్ సయ్యద్,మండల మైనారిటీ ఉపాధ్యక్షుడు ఖాజా, నాయకులు బి.రవీంద్రా రెడ్డి, నరేష్,లక్కాకుల బాస్కర్,సంకల పాపయ్య, శిగిచెర్ల మహేష్,మధిరా యల్లయ్య,పలువురు టిడిపి, బిజేపి నాయకులు వున్నారు.

టీటీడీని బ్రష్టు పట్టించిన జగన్

గొడ్డుమాంసం, చేపలతో తయారైన నూనెని ప్రసాదంలో కలపడమా
వారి ప్రసాదాలలో జంతువుల మాంసాల నూనెలను వాడుతారా..?
రూ.75లక్షలతో నాణ్యతను కొలిచే యంత్రాన్ని పట్టుకోలేరా
ఆ గోవిందుడినే మోసం చేస్తారా
కల్తీ కంత్రీల దారుణాలు

నెల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం ఆధ్యాత్మికంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో తయారు చేసి లడ్డూలను అపవిత్రం చేసిన దుర్మార్గుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్న మంత్రుల సమావేశంలో తిరుమలలో వెంకటేశ్వరస్వామి మహాప్రసాదం లడ్డులలో జరిగిన అపవిత్రతను వెల్లడించడం వెంకటేశ్వరస్వామి హిందువుల భక్తులందరికి చాలా బాధ వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చినట్లు నుండి తిరుమల ప్రసాదం లడ్డులు దుర్గంధమైన వాసన, నాణ్యత లేదని భక్తులు విమర్శలు చేస్తూ ఈవో ఆనాటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి పట్టించుకోలేదని ఆనం ఆరోపించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.సురేంద్రనాథ్, ఫుడ్ ఎక్స్పర్ట్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రొఫెసర్ డి.స్వర్ణలతలతో టీడీపీ కూటమి రాగానే తిరుమలలో చేసే లడ్డు ప్రసాదాలు అన్నప్రసాదాలు ఎందుకు బాగలేదని ఒక కమిటీ వేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాకమునుపు కర్నాటక నుండి నందిని కంపెనీ వాడే వాళ్ళని, జగన్ దానిని మార్చేశాడని, అందుకు ప్రధాన కారణం నందిని నియ కంపెనీ వాళ్ళు లంచం ఇవ్వరు కాబట్టే దానిని జగన్ రద్దు చేశాడన్నారు. ఈవిషయంపై కర్ణాటక అసెంబ్లీలో కూడా చర్చ జరిగిందని తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ప్రస్తుతం రూ.100లకి తక్కువ ఉండదని, వైసీపీ ప్రభుత్వం ఆనాటి చైర్మన్ వేలంపాట పిలిచి కేజీ ఆవు నెయ్యిని రూ.320లకు ఇవ్వడం వీళ్ళ కల్తీల కంత్రీలైన ధర్మారెడ్డి సుబ్బారెడ్డిలు నిదర్శనం అన్నాడు. ఇంత తక్కువ ధరకి ప్రపంచంలోనే ఆవు నెయ్యి రాదని అన్నారు. రోజుకు 15000 కేజీలు మీ లాంఛాలు కోసం అక్కడ సప్లయర్లు తప్పు చేశారని విమర్శించాడు. టీటీడీ దేవస్థానం వారు రూ.75 లక్షలు పెట్టి నాణ్యతను కొలిచే యంత్రాన్ని ఎంత అని పెట్టి ఒక ల్యాబ్‌ని పెట్టుకుంటే నీ బాగోతం ఎక్కడ బయట పడుతుందో అని భయమా అంటూ వెంకటరమణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని కాపాడినందుకు ఈ దేశం బాగు చేయాలనుకునే వెంకటేశ్వరస్వామిని మీరు మోసం చేస్తారా.. అదే విధంగా హిందు మనోభావాలను మోసం చేయొచ్చా అంటూ సూటిగా ప్రశ్నించాడు. ఏఆర్‌ఫుడ్స్ కంపెనీ నాణ్యమైన నెయ్యి అని సుబ్బారెడ్డి చెప్పాడని, వీళ్ల నెయ్యిని తెప్పించిన ఒక ట్రక్కుని గుజరాత్‌లో ఉండే ప్రపంచంలోనే నెంబర్ వన్ ల్యాబ్ అయినా నేషనల్ డైరీ డవలప్‌మెంట్ ఫుడ్ లేబరేటరీలో టెస్ట్ చేయడం జరిగిందని, దాంతో వెంకటేశ్వరస్వామి చేసిన లీలలు బయటకు వచ్చాయని ఆనం తెలియజేశాడు. గొడ్డు మాంసంతో చేపల నూనెతో తయారైన నూనె, అదేవిధంగా మనకు తెలియని ఎన్నో రకాలైన జంతువుల కళేబరాలతో తయారైన నూనెలను లడ్డు ప్రసాదాలతో కలిపినట్లు పరీక్షలలో వెల్లడైందని ఇంతకన్నా మరో మహాపాతకం ఉంటుందా..? వైసీపీ నేతలు చేసిన లంచాలకు అంటూ తీవ్రస్థాయిలో ఆనం మండిపడ్డాడు. ఈ లేబులు పరీక్షలు ఏమైనా తప్పు ఉన్నాయేమో అనే అనుమానంతో మరో ల్యాబ్‌లో కూడా పరీక్షలు చేయించడం జరిగిందని, రెండు ఒకే విధమైన రిపోర్టులు వచ్చాయన్నాడు. ప్రసాదంలో కలపాల్సిన నెయ్యి శాతం 90శాతం ఉండాలని గత ప్రభుత్వం వాడిన నెయ్యి అందులో 20 శాతం కూడా లేదని ఆ లెక్కలకు సంబంధించిన పత్రాలను వెంకటరమణారెడ్డి చూపించాడు. నెయ్యి నాణ్యతలో కనీసం 20 శాతం కూడా నెయ్యి లేదని ల్యాబ్‌లో తేలిపోయిందన్నారు. ఓరేయ్ సుబ్బారెడ్డి సాక్షాత్తు దేవదేవుడైన వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదాల్లో జంతువుల మాంసాలకు సంబంధించిన రూనెలు వాడుతారా నువ్వు అసలు మనిషివేనారా అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. ఇది ఎంత అపచారం ఇది న్యాయమేనా అంటూ ఆ దేవదేవుడికి ఆనం మొరపెట్టుకున్నాడు. ఆ దేవదేవుడు జగన్ మోహన్‌రెడ్డి కుటుంబాన్ని నీ కుటుంబాన్ని చల్లగానే చూస్తున్నాడు కదా అందుకని మీరు దిగజారింది. నికృష్టుల్లారా అంటూ జగన్ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేశాడు. మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. జైల్లో పెట్టారు అయితే ఆ దేవుడు మిమ్మల్ని ఎం చేశాడని ప్రశ్నించాడు జగన్‌మోహన్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఆయన బంధుత్వంలో ఎవరు కూడా దేవుని నమ్మరు అనేదానికి నిదర్శనం ఇది ఒక్కటేనని ఆనం వెంకటరమణారెడ్డి తెలియజేశారు. హిందూ బంధువుల్లారా దేవుని భక్తుల్లారా ప్రజలారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన మరోసారి ప్రజలకు గుర్తు చేశారు.

కిషోర బాలికలకు రక్తహీనతపై అవగాహన

బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయి తీలోని జిసి అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిం చారు. ఈకార్యక్రమం సూపర్ వైజర్ శంకుతల నేతృత్వంలో నిర్వహించా రు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు తల్లులకు, గర్భవతులకు పలు సూచనలు ఇచ్చారు. రక్త హీనత లేకుండా గర్భవతులు పౌష్టిహారం తీసుకోవాలని సూచించారు. అలాగే కిషోర బాలికలకు రక్తహీ నత గురించి వివరించారు. పౌష్టికాహారం అంటే ఏమిటి దానిని ఏలా తీసుకోవాలి అన్న విషయంవారికి క్షుణ ంగా వివరించారు. ఆకుకూరలు, పండ్లు, తాజా కూరగాయాలు తీసుకోవాలని, అలాగే పాలు, గుడ్లు కూడా బాగా తీసుకోవాలని చెప్పారు. వీటిన్నింటితోపాటు వ్యక్తిగత శుభ్రత గురించి కూడా వివరించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు బి.వి ప్రసాద్, షేక్. ఇంతియాజ్, అంగన్‌వాడీ టీచర్లు ఎ.పద్మలతా, ఎస్‌కె హాబీబున్సీసా, బి.ప్రమీల, పి.రాజమ్మ, పి.మాధవి తల్లులు, గర్భవతులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా ఉదయగిరి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ఉదయగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఉదయగిరిలో ఎస్టి.మార్క్స్ చైల్డ్రన్స్ హోమ్, అనాధాశ్రమంలో తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ టిడిపి యువ నేతలు చింతనబోయిన శివకృష్ణ ఆధ్వర్యంలో హరీష్ కొండలు వినోద్ రామ్మోహన్ పెంచయ్య బాలకృష్ణ అనాధ పిల్లలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి, ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని చిన్న వయసలోని ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఇంకా ఎన్నో పదవులు అధిరోహించాలని ఉదయగిరి ప్రజల తరఫున మేం కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్, మాజీ సర్పంచ్ రియాజ్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, వెంగయ్య, జైరాములు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛతవైపు మెప్మా ఉద్యోగులు

బుచ్చి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగా మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మెప్మా సిఒ నర్మదా ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీలు, మెప్మా సిబ్బంది బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుద్ధ్యం చేపట్టారు. అనంతరం ఏఏన్‌ఏమ్‌ల ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్య క్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు అమూల్యమైన ప్రజా సేవను అందిస్తున్నారని ఆయన తెలిపారు. అయితే వారి పనిస్వభావం వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడే వివిధ వృత్తి పరమైన మరియు పర్యావరణ ప్రమాదాలకు గురి చేస్తుందన్నారు. దాని వల్ల వారు విషపూరిత పదార్థాలు బయోహాజర్డ్ వ్యర్థాలు మరియు ప్రాణాంతక వాయువులకు గురవడం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటే నగరం ఆరోగ్యంగా ఉంటు ందని తెలిపారు. ఈకార్యక్రమంలో మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

బాలకృష్ణారెడ్డినగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన కావలి ఎంఇవో

కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : కావలి మండల పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం కావలి ఎంఇవో-1బి.గోవిందయ్య సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజన పథక నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు. అలాగే ఉపా ధ్యా యులకు కూడా పాఠశాల నిర్వహణలో సూచనలు అంద జేశారు. పాఠశాల అభివృద్ధికి అందరు దోహదపడాలని కోరారు.

వరద బాధితుల పిల్లలకు నోట్‌బుక్స్ వితరణ చేసిన ఆటోడ్రైవర్ సురేంద్ర

కావలి రూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : విజయవాడ ప్రకాష్‌న గర్‌లోని సిహెచ్‌ఎస్‌పిఆర్‌యంసి ఎలిమెం టరీ స్కూలులో 126 మంది విద్యార్థులకు కావలి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర కావలి లోని శ్రీ రాఘవేంద్ర పేపర్ మార్ట్ వారి సహకారంతో ఒక్కొక్కరికి 10 నోట్‌బుక్స్, ఒక పలక అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు పి.నాగమణి మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలతో పాటు ఈ ప్రాంతం కూడా నీట మునిగిందన్నారు. అందరి ఇళ్లల్లో, పాఠశాలలో బుక్స్, టేబుల్స్, వస్తు సామాగ్రి మొత్తం తడిచి పాడైపోయాయని తెలిపారు. మా పాఠశాల పరిస్థితి తెలుసుకున్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దాత సహకారంతో విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పలకలు అందజేయడం సంతోషంగా వుందన్నారు. ఆటో డ్రైవర్ సురేంద్ర చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఆటోడ్రైవర్ సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా దాతల సహకారంతో ఇప్పటికే మూడు సార్లు విజయవాడ వరద బాధితులకు సేవలందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు నాల్గవ సారి పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు ఇవ్వాలనే ఉద్దేశంతో విజయవాడకు రావడం జరిగిందన్నారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేయడం సంతోషంగా వుందన్నారు. దీనికి సహకరించిన శ్రీ రాఘవేంద్ర పేపర్ మార్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రమాదేవి, టి.అనీల్‌కుమార్, వి.సూర్యకుమారి, బి.క్రిష్టకుమారి, హెచ్.ప్రేమవాణిలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వింజమూరు, సెప్టెంబర్19ప్రభాతవార్త: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ 53వ జన్మదినోత్సవాన్ని గురువారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనం గా నిర్వహించారు. జిల్లా తెలుగుదే శంపా ర్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటే శ్వర్లు , మాజీ ఎంపిటిసి సభ్యులు గుం జాల వెంకటరమణయ్య, మండల యువ నాయ కులు గణపం సుదర్శన్‌రెడ్డి, పట ణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డిలు ఇత ర నాయకులతో కలసి జన్మదిన కేక్‌ను కట్‌చ సి పంచిపెట్టారు. ఈసందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజల అదృష్టం కొద్ది యువకిషోరం, యంగ్ అండ్ డైనమిక్ హీరో అయిన కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా వచ్చాడన్నారు. గతంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టడంతోపాటు వింజమూరులో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి ఎంతో మంది పేదలకు అన్నదాతగా నిలిచాడన్నారు. ఎమ్మెల్యే అయిన అనంతరమే నియోజకవర్గ అభివృద్ధి కోసమే తపన పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఉపాది అవకాశాల కోసంకృషి చేస్తున్నారన్నారు. మహిళా సాధికారతను సాధించే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల విజయవాడలో వరదసహాయక చర్యల్లో పాల్గొని సహాయకారిగా పేరొందాడన్నారు. ఆయన నేతృత్వంలో నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయలకు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు , దాట్ల కృష్ణారెడ్డి, డి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, పాములపాటి మాల్యాద్రి , మంచాల శ్రీనివాసులునాయుడు, నూతలపాటి జయలక్ష్మి ,మహేంద్ర, మాబాషా, బిజెపి నాయకులు డేగా మధు, మెంటా రమేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవితానికి సోపానం

వింజమూరు, సెప్టెంబర్19ప్రభాతవార్త: పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవితా నికి సోపానమని వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మజాకుమారి పేర్కొ న్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషక మహ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భవతులకు సరైన పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యానికి బాటలు వేయాలన్నారు. గర్భవతులు, బాలింతలు అదనపు ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించా లన్నారు. పాలు , మాంసం, కోడిగ్రుడ్లు, ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు ఎక్కువగా తీసుకునేలా చూడాలన్నారు. ఐరన్ పోలిక్, కాల్షియం ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వివిధ ఆహార పదార్థాల నుండి తగిన పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు తీసుకునేలా చూడాలన్నారు. ఉప్పు మితంగా వాడుతూ సురక్షితమైన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య కరమైన ఆహార అలవాట్లను అనుసరించాలన్నారు. పిండిపదార్థాలు, పీచుపదార్థాలు, ఖనిజలవణాలు తదితర పోషకాలను తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. 0-6సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహార లోపం ఉంటే గుర్తించాలన్నారు. బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత లేకుండా ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఐరన్, కాల్షియం మాత్రలను అందించాలన్నారు. ఐరన్, కాల్షియం లభించే మునగాకు, బెల్లం, రాగులు తీసుకునేలా చూడాలన్నారు. గృహ సందర్శన ద్వారా బరువు తక్కువ పిల్లలను గుర్తించి తగిన పోషకాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటిస్తూ చిన్నారులకు, బాలింతలకు సరైన పద్ధతిలో పోషకాహారం ఉండేలా చూడాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం సంపూర్ణమైన ఆహారం చాలా అవసరమన్నారు. మనం తినే పదార్థాలతోనే మనకు పోషక విలువలు లభిస్తాయని అవిమన శరీర పెరుగుదలకు, రక్షణకు అవసరమన్నారు. మితాహారం వలన ఎక్కువ కాలం జీవించవచ్చన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుజాత, శ్రీదేవి, విజయలక్ష్మి, షకీలా , ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఒ , ఎఎన్‌ఎంలు, నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల ఎంపిక

వింజమూరు, సెప్టెంబర్19ప్రభాతవార్త: వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్యలు ప్రారంభించారు. మొదటిరోజు అథ్లెటిక్స్ విభాగంలో అండర్ 14,17, బాల , బాలికల విభాగంలో వివిధ పాఠశాలల నుంచి సుమారు 150మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనపరచిన వారిని ఎంపిక చేశారు. శుక్రవారం యోగా, షటిల్‌బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తామని, శనివారం ఖోఖో, వాలీబాల్, చెస్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో పిడి ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, వెలుగోటి కృష్ణ, ఆర్.అంజయ్య, ఎన్.సుమలత, ఎన్.మాచర్ల, క్రీడాకారులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి గారూ...మా మొర ఆలకించి ఆదుకోండి !

కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : న్యాయమూర్తి గారూ...మా మొర ఆలకించి మమ్మల్ని ఆదుకోవాలని బాధితు లు గగ్గోలు పెడుతున్నారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బాధిత ులరాలు షేక్ సోని గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన కుటు ంబానికి జరిగిన అన్యాయంపై వాపోతూ వివరాలు వెల్లడించారు. కావలి పట్టణ లోని బుడమగుంట కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వేస్తున్న కోలాటం వద్ద చిన్నపాటి గొడవ జరిగిందని బాధితురాలు సోని తెలిపారు. న్యాయవాది జయలక్ష్మి, ఆమె అనుచరులు నరేష్, ఉషారాణి, శారదలు మాపై దాడి చేసి గాయపర్చారన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందామన్నారు. అయితే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాకు న్యాయం చేయడం లేదని వాపోయారు. చిన్నపాటి గొడవకు తనపై న్యాయవాది జయలక్ష్మి, ఆమె అనుచరులు తీవ్రంగా కొట్టి గాయపర్చారన్నారు. అయితే మమ్మల్నే కొట్టి మా మీదే కేసు నమోదు చేయించి తన భర్తను జైలుకు పంపించారన్నారు. ఈ విషయంలో తాము ఎటువంటి తప్పు చేయలేదని చెప్పారు. కావలి రూరల్ పోలీసులు న్యాయవాది జయలక్ష్మి వైపు మాట్లాడుతూ మాపైనే కేసులు నమోదు చేసి మేము ఇచ్చిన ఫిర్యాదులు తీసుకోలేదని ఆమె వాపోయింది. అలానే మాకు ఎవరైనా సాయం చేస్తుంటే వారిపైన కూడా కేసు నమోదు చేయిస్తున్నారని తెలిపారు. దీంతో మమ్మల్ని పలకరించేందుకు కూడా కొందరు భయపడుతున్నారని ఆమె విలపించారు. న్యాయమూర్తులు అన్నా, న్యాయవాదులు అన్నా మా కుటుంబానికి ఎంతో గౌరవం వుందన్నారు. తాము సక్రమంగా చదువుకోలేదని ఏదైనా తప్పులు వుంటే మన్నించి న్యాయవాది జయలక్ష్మి నుంచి రక్షణ కల్పించాలని కోరారు. మేము పెట్టిన కేసులు కూడా తీసుకుని విచారణ జరిపి న్యాయం చేయాలని ఆమె ప్రాధేయపడ్డారు. ఈ సమావేశంలో ఆమె కుటుంబ సభ్యులు తాళ్ళూరు నాగమణి, నల్లగండ్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కావలి పురపాలక సంఘ న్యాయసలహాదారుడుగా శివప్రసాద్‌రెడ్డి



కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : కావలి పురపాలక సంఘం న్యాయ సలహాదారుడుగా పుల్లా వెంకట శివప్రసాద్‌రెడ్డిని నియమించారు. గురువారం ఆయన మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు తీసుకున్నారు. కావలి పురపాలక సంఘ న్యాయ సలహాదారుడుగా న్యాయవాది శివప్రసాద్‌రెడ్డిని నియమించడంతో పట్టణంలోని పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

రైతులు ఉపాధిలో ఉద్యానవన పంటలను సద్వినియోగం చేసుకోండి

రాపూరు, సెప్టంబరు19ప్రభాతవార్త : మండలంలోని రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న ఉద్యానవన పంటల పథకాన్ని సది ్వనియోగంచేసుకోవాలని ద్వామా పిడి బి.శ్రీనివాసులు కోరారు. గురు వారం రాపూరు మండల సమావేశ మందిరంలో ఆయనఉద్యానవన పంటల పెంపకంపై రైతులు, ఉపాధి సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందితో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పోలాల్లో 21 రకాల పండ్ల తోటల పెంపకానికిఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో ఎకరానికి 3 సంవత్సరాలకు కలిపి రూ.1లక్షా 7 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మండల ంలో 300 ఎకరాల పండ్ల తోటల పెంపకం లక్ష్యం కాగా ఇప్పటికి 266 ఎకరాల పూర్తయి ందని మిగిలన లక్ష్యన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఉద్యానవన పిడి మృదుల, యంపీడీఓ ఎల్. ఏడుకోండలు, ఎపిఓ సుబ్బరాయుడు, ఇసి, పలువురు టిఎలు, ఏపీఎలు, రైతులు, గ్రామ సచివాల యాల వ్యవసాయ సహాయక సిబ్బంది వున్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ప్రతిభ చూపాలి

రాపూరు, సెప్టంబరు19ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా మంచి ప్రతిభ చూపాలని రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ చింతగుంట సుప్రజ కోరారు. గురువారం పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించా లన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలగటంతో పాటు, మంచిఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠ శాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కె.వి.రామయ్య పలువరువ్యాయామ ఉపాధ్యాయులు ,విద్యార్థినీ ,విద్యా ర్థులు తదితరులున్నారు.

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

చేజర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని ఏటూరు గ్రామ సచివాలయంలో ఇన్‌చార్జి జిల్లా డ్వామా పీడి శ్రీనివాసులు గురువారం ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించా రు. అనంతరం ఆయన మాట్లాడుతు జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకం ద్వారా ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఉపాధీహామి పథ కం ద్వారా నిమ్మ జామ బత్తాయి, మామిడి ఉద్యాన పంటలను రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. అందుకు సంబందించి ప్రభుత్వం ఉచితంగా మొక్కల ను సాగుకు ఖర్చు లను ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపిడి శంకరనారాయణ, ఏపిఒ వెంకటేశ్వర్లు, ఉపాధీహామి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కలువాయిలో మత్యకార సంఘం మహాజన సభ

కలువాయి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో అంకమ్మ గుడి వద్ద కలువాయి మత్యకార సహకార సంఘం సభ్యు లతో మహాజనసభలు గురువా రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా ఈకార్యక్రమంలో పాల్గొన్నకావలి మత్యకార సహాయసంచాలకులు శ్రీని వాసులు పాల్గొని ఆయన మాట్లా డుతు జులై 2022 న నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు ఈ సంఘ తీర్మానం జరిగే సమయంలో అదే విధంగా సంఘం నందు జరిగిన లావాదేవిలు గాని సంఘ సభ్యులకు ఎవ్వరికి తెలియ పరచకుండా ఇష్టానుసారంగా రికార్డులలో రాయడం జరిగిందని వచ్చిన ఫిర్యాదు మేరకు పై అధికారుల ఆదేశాల ప్రకారం కలువాయి సంఘ సభ్యులతో మహాజన సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఏడి శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకుసభ్యులు సభ దృష్టికి తీసుకొని వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని రికార్డులలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. సభ్యుల ఫిర్యాదులు పరిశీలించి రుజువైన ఎడల పాలక సభ్యులపై చర్యలు చేపడతామని పై అధికారుల ఆదేశానుసారం పాలకవర్గ సభ్యులను రద్దు చేయడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నెల్లూరు మత్యకార సంఘ ఏడి రంగనాదబాబు, వి ఎస్ఎ సంబందిత అధికారులు మత్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నా రాజకీయ భవిష్యత్‌ను నాశనం చేయడానికి నాపై కుట్ర

అనంతసాగరం, సెప్టెంబర్19ప్రభాతవార్త: నా రాజకీయ భవిష్యత్‌ను నాశం చేసేందుకు నాపై వైసిపి పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రయ త్నాలు చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ నాయకులు నీలం అంజయ్య ఆరోపించారు. మండలంలోని మంచాలపల్లి జంగాల కాలనీలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ తమ వీధిలో కర్పూరం వెంకటేష్ అనే వ్యక్తి ఒకరి ఇంటివద్దకు వెళ్ళి ఇంటి నుంచి మురుగునీరు వస్తున్నాయని దీని వలన రోడ్డు బురదమయం అవడమే కాక అనారోగ్యాలు వస్తాయని మురుగునీటిని రాకుండా అరికట్టండి అని చెప్పగా నువ్వు ఎవరివిరా మాకు చెప్పడానికి అని అతనిని దుర్భాషలాడి దాడి చేశారని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అతను కిడ్నీ సంబంధిత బాధితుడని అతడిపై ఎందుకు దాడిచేశారని అడగాలని అనుకుంటే వారు మాపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఇది కేవలం నేను రాజకీయంగా ఎదుగుతున్నానని ఓర్వలేని కొందరు వైసిపికి చెందిన వ్యక్తులు కుట్ర చేస్తున్నారన్నారు.

హార్టి కల్చర్ ప్లాంటేషన్‌పై అవగాహన

కలువాయి సెప్టెంబర్ 19ప్రభాతవార్త : మండలంలో హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు సంబందించి జరుగుతున్న కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఆర్ జిఎస్ ప్రాజక్టు డైరక్టర్ శ్రీనివాసులు గురవారం సంబ ందిత అధికారులకుతెలియజేశారు. ఇందుకు సంబం దించి మండలంలో ఇప్పటి వరకు 330 ఏకరాలకు నివేదిక సిద్ధం చేశామని తెలిపారు. ప్రస్తుతం వాటికి సంబందించి 3 సంవత్సరాల వరకు అవసరమైన అన్ని రకాల ఎరువు, మందులు ఉచితంగా అందజే యడం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్లాంటేషన్ ఏపిడి మృదులా, ఏపిఒ మురళీ, ఏఒ ప్రతాప్ ,ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది హార్టికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని కావలిలో బిజెపి రక్తదాన శిబిరం

కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోడీ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని సేవా పక్షోత్సవాలలో భాగంగా బిజెపి కావలి పట్టణ శాఖ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో కావలి సాయి డిగ్రీ కళాశాలలో గురువారం కావలి రెడ్‌క్రాస్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బిజెపి కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కు మార్‌యాదవ్‌లు మాట్లాడారు. విశ్వ వేదికపై మాతృదేశ గౌరవాన్ని ఇనుమడింపజేసిన సమర్దవంతమైన నాయకుడు, వికసిత్ భారత్ రథసారథి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. పేదరికంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా అత్యున్నత స్థానాలను అధిరో హించారన్నారు. సాధారణ చాయ్‌వాలా నుండి దేశానికి అధినేత అయ్యారన్నారు. వరుసగా మూడు సార్లు బిజెపి నేతృత్వంలోనే ఎన్డీఏ సర్కార్ అధికారంలోకి వచ్చి మోడీ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టా రన్నారు. మోడీ నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పరుసు వెంకటేశ్వర్లు, వింతా రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పూనూరు మాధవిరెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, మందా కిరణ్‌కుమార్, కోడూరు మురళీకృష్ణ, సుందరశెట్టి సుజి, మందా శ్రీనివాసులు, ముంగమూరి వెంకటరెడ్డి, భక్తవత్సలరెడ్డి, అనిత, గుపి కృష్ణ, మేదరమెట్ల మణిదీప్, దేవుళ్ల రాకేష్, వెంగళరావు, మేఘనాథ్, చేవూరి ప్రసాద్, మట్టా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందంటూ గ్రామస్తుల ఆందోళన

మనుబోలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని ఆ గ్రామస్తులు తెలిపారు. చెరుకుమూడి పంచాయతీ ముద్దుమూడి గ్రామంలో సబ్ స్టేషన్ కొత్తగా పెట్టారని రైతులు తెలిపారు. గ్రామంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు

సాయి బాబా గుడిలో అన్నదానం

విడవలూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : విడవలూరు గ్రామంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయినాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, తైలాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు వ్యవహరించారు. రాత్రి పూల అలంకరణ పూజలు చేసారు. దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ కమిటీ వ్యవహరించారు.

ఘనంగా ఎమ్మెల్యే కాకర్ల జన్మదిన వేడుకలు

వరికుంటపాడు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు, అభివృద్ధి ప్రధాత కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు టిడిపి మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద గురువారం టిడిపి నేతలు, జనసేన నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఏర్పాటు చేసిన కేకు ను మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్ రావు కట్ చేసి నేతలకు తినిపిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. టపాసుల మోత మోగించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పధంలో తీసుకువెళ్తు, ప్రజా నాయకుడుగా ప్రఖ్యాతలు గడిస్తున్న శాసన సభ్యుడు కాకర్ల సురేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాక్షించారు. ప్రతి కార్యకర్త, ప్రజల ఆశీస్సులతో సంతోష జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమములో జెడ్పీటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు చంద్రా ఉమామహేశ్వరావు, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షుడు నాయబ్ రసూల్ పఠాన్ టి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ యేనుగు వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి నేతలు పోకా మహేష్, నాదెండ్ల రాజేంద్ర, తెల్లగొర్ల వెంకటయ్య, పొద మాధవ్, సుంకర రాధాకృష్ణ, అంద్రా శివరామిరెడ్డి, లోకసాని రవికుమార్, ఆరికొండ వెంకటరత్నం, నూనె ప్రసాద్, నందిపాటి ఆరోన్, లాభాన్, నల్లగొర్ల వెంగళరావు, రంగారావు, మహిళ నాయకురాలు మాగంటి శాంతమ్మ, అరుణమ్మ, భాగలక్ష్మి వివిధ గ్రామాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎల్ఎ కాకర్ల జన్మదిన వేడుకలు

జలదంకి, సెప్టంబర్19, ప్రభాతవార్త: ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ 53వ జన్మదిన వేడుకలను గురువారం జలదంకి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో స్తానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణ లో జరిగిన కార్యక్రమానికి మండల నలుమూలలనుంచి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. అందరి ఆనందోత్సహాలు మద్య కేక్‌ను కటచేసి స్వీట్లు పంచిపెట్టారు. కాకర్ల జిందాబాద్, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మాఎంఎల్ఎ అంటు పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతు కాకర్ల ఉదయగిరి నియోజకవర్గ శాసనస భ్యుడు కావడం అదృష్టంగ భావిస్తున్నామన్నారు. విద్యావంతుడు సేహశీలి అయిన ఎంఎల్ల ఏలుబడిలో నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి పదాన నడవడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. అందులో భాగంగానే ప్రయోగాత్మకంగ ఇటీవల మండలపరిధిలోని జమ్మలపాళెంలో పంచాయతి ప్రజాదర్బార్ కార్యక్రమం చేపట్టారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకోసం పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో ప్రజాపాలన మొదలైందని ఆయన సమర్ధ పాలనతో మనుముందు అభివృద్ధిలో అన్ని మండలాలు దూసుకుపోవడం పక్కా అని పేర్కొన్నారు. యువలీడర్ మరెన్నో పుట్టిన రోజు లు జరుపుకుంటు మరింత తన్నత స్థితికి చేరుకొని అత్యున్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిం చారు. ఈవేడుకలో ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, పూనూరు భాస్కర్‌రెడ్డి, మునగాల తిరుమల రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, డాక్టర్ పివి రమణయ్య, నక్కా మధవరావు, కూరపాటి మాలకొండారెడ్డి, గొర్రిపాటి ఎల్ల మందారెడ్డి, శివారెడ్డి, వడ్డే శ్రీనాద్‌రెడ్డి, చల్లా హనుమారెడ్డి, బండారు తిరుపతిరెడ్డి, పాలంకి మురళి, అప్పలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జలదంకిపై కాకర్లకు ప్రత్యేక దృష్టి

జదంకి, సెప్టంబర్19, ప్రభాతవార్త ఃజలదంకి మండలం విలక్షణమైనది ఈమండలంపై ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచి వున్నాడు. అందరు విభేదాలను ప్రక్కనపెట్టి మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించుకోవాలని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్ పిలుపుని చ్చాడు. ఎంఎల్ఎ కాకర్ల జన్మదిన వేడుకల్ని జలదంకి నిమ్మలపల్లి శ్రీనివాసులు రైస్‌మిల్ ఆవరణలో పండుగగ జరుపుకున్నారు. జనసేన ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నేత నిమ్మలపల్లి రామచైతన్య, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ భాద్యుడు గంటా అశోక్ ఆద్వర్యంలో వేడుకగ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెంకట్ పాల్గొని హర్షద్వానాల మద్య కేక్‌ను కట్‌చేశారు. స్వయంగ ఆయనే నేతలు, కార్యకర్తలకు స్వీట్లుతినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రత్యేక పరిస్థితుల్లో కూటమి భాగస్వాములైన జనసేన, బిజెపి నేతలు కాకర్ల గెలుపులో ఎంతో కీలకంగ పనిచేసి 9వేల పైచిలుకు మెజారిటి సాధించేలా కష్టించారని కొనియాడారు. వారికి ప్రత్యేక ధన్యావాదాలని వారిని ఎంత శ్లాఘించిన తక్కువేనని అన్నారు. ఈనేపద్యంలో కాకర్ల సురేష్‌కు మీమీద ప్రత్యేక ప్రేమాభి, మానాలు వున్నాయి. కావున అందరు ఏకత్రాటిపై వుండి ప్రభుత్వ ఫలాలను పొందాలని పిలుపునిచ్చారు. అయితే ఈజన్మదిన వేడుకలు జలదంకిలో వేర్వేరు గ్రూపులు విడివిడిగ నిర్వహించడం ఇక్కడ చర్చనియాంశ మైంది. పైగా నిమ్మలపల్లి వారి ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో సభాధ్యక్షుడిగి వ్యవహరించిన గట్టుపల్లి టిడిపి సీనియర్ నేత కొల్లా రాధాకృష్ణఉదయగిరి నియోజకవర్గ టిడిపి అబ్జర్‌వర్‌ను సస్పెండ్ చేయాలంటు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గ మారాయి. అంతేకాకుండ కమ్మవారిపాళెంకు చెందిన మరోసీనియర్ లీడర్ పచ్చా పెంచల్‌నాయుడు పార్టీ పుట్టినప్పటినుంచి తెలుగుదేశం జండా నీడనవుండి కష్టాలలో వెన్నంటి మొన్నజరిగిన ఎన్నికల్లో తాను, తన సతీమణి మహిళా నాయకురాలు కాకర్ల గెలుపుకొసం ఎంతో కృషిచేశామని అన్నారు. అయితే ఎంఎల్ఎ కాకర్లఇటీవల కమ్మవారిపాళెం విచ్చేసిన సందర్భాన తనకు మాటమాత్రం కూట చెప్పక మనోవేదనకు గురిచేశారని వాపోయారు. అంతేకాకుండ జలదంకిలో జరిగిన సమావేశానికి కూడా అహ్వానం లేకపోవడం కృంగదీసిందని విచారం వ్యక్తంచేశాడు. ఇలా సీనియర్‌లను అవమాన పరచే కార్యక్రమంప్రస్తుతం మండల పార్టీలో నెలకొని వుందని ఇది ఎంతమాత్రం పార్టీకి ఆరోగ్యకరం కాదని అన్నారు. ఈరకమైన భేదాభిప్రాయాలు నెలకొన్న తరుణంలో ఎంఎల్ఎ చొరవచూపాలని పలువురు అభిప్రాయ పడడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ నేతలు తల్లపనేని మధు, కొరప్రాటిరామారావు, పూనూరు రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి కుట్టుబోయిన మాధవ, అన్నవరం ఎంపిటిసి సభ్యుడు కోర్సిపాటి మాధవరెడ్డి, చల్లా హనుమారెడ్డిబండారు తిరుపతిరెడ్డి, నిమ్మకాయల మురళియాదవ్, కంచర్ల మురళినాయుడు, వడ్డే శ్రీనాద్‌రెడ్డి, సుధీర్, వడ్డే వంశి తదితరులు పాల్గొన్నారు.

గోనుపల్లి అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు

గోనుపల్లి(రావూరు), సెప్టంబరు19ప్రభాతవార్త : మండలంలోని గోనుపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో రావూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధఆధ్యక్షతన గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలునిర్వహించారు. ఈ సందర్భంగా యం.ఎల్.హెచ్.పి హెప్సిబా తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంవల్ల కలిగే లాభాలు, పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యం. పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుదర్శనమ్మ, ఎ.రమ్య, మల్లీశ్వరీ, సంపూర్ణమ్మ, పలవురు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులున్నారు.

గిలకపాడులో పౌష్టికాహార మాసోత్సవాలు

గిలకపాడు(రావూరు), సెప్టంబరు19 ప్రభాతవార్త : మండలంలోని గిలకపాడు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. వేపినాపి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లోపౌష్టికాహార అవశ్యకతను గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులకు ఆమె వివరించారు. ప్రతి ఒక్కరు మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.అంకమ్మ, కె.కవిత, పలువురు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు వున్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన

బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : బోగోలు మండలంలో గురువారం కావలి వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. బోగోలులో పలువురు నేతలు, కార్యకర్తలను కలిసి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్న అనంతరం ఆయన తాళ్ళూరులో అనారోగ్యంతో బాధపడుతున్న గొత్తల శేషయ్యను పరామర్శించారు. అలాగే బోగోలు మాజీ సర్పంచ్ పర్రి అంకులయ్య అనారోగ్య కారణంగా చికిత్స అనంతరం నెల్లూరులో వారి కుమార్తె ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా వుంటానని అందరు మనోధైర్యంతో ముందుకు సాగి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్, నాగులవరం సొసైటీ మాజీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, పార్టీ నేతలు తుమ్మల రమణయ్యనాయుడు, మేకల శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులు ఎంపిక

బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలకు వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికల్ని ఎంపిక చేశారు. ఐదు క్రీడలకు సంబంధించి ఈ పోటీలు నిర్వహి ంచగా వీటిని మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుప్రారంభించారు. అంతకుముందు బాలబా లికల చేత క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు జయమ్మ, నరసింహరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్‌ఠాగూర్, గంగాధర్, ఎల్.సుధీర్‌బాబు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలపై ర్యాలీ

బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహారంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించారు. జువ్వలదిన్నె సెక్టార్ సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు కె.శివజ్యోతి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై ఇంటింటి ప్రచారం

బిట్రగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : బోగోలు మేజర్ పంచాయతీలోని బేత నీయపేటలో గురువారం స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై ఇంటింటి ప్రచారాన్ని నిం్పహించారు. పంచాయతీ కార్యదర్శి జహీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా సీమంతాలు

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార పోషణ మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులు కాన్పు అయ్యేంత వరకు వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. గర్భవతులు ఎవరైనా రక్తహీనతతో బాధ పడుతుంటే అటువంటి సమాచారాన్ని ఆరోగ్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని వారు తీసుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు సాంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, ముత్యాలమ్మ, నాగమ్మ, సుమతి, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ఈ పథకం అమలు తీరు తెన్నులపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా కనీసం ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీని వలన వాతావరణంలో సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ పోటీలు

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పాటూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్-14, అండర్-17కు సంబంధించి స్కూల్ గేమ్స్ బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఎంపికలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ క్రీడా ఎంపికలను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ క్రీడల వలన మేదస్సు మరింత పదును అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. మండల స్పోర్ట్స్ కన్వీనర్ బి. వెంకటరమణయ్య మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు ప్రతి ఒక్కరిలో దేహ దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి క్రీడా పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల టీమ్‌గా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, డెలీలా, పీఈటీలు వెంకటసుబ్బమ్మ, నాగరాజు, సాయితేజ, అజయ్, పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, శేషయ్య, రవిశంకర్, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే నివాళులు

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : కోవూరు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బాల రవి తండ్రి బాల రామయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు గురువారం కోవూరు లోని పారువేట వీధిలో ఉన్న వారి నివాసంలో కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు బాల రవి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బాల రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కృష్ణచైతన్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పెంచలయ్య, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు రవీంద్రరెడ్డి, దయాకర్‌రెడ్డి, నాటకరాణి వెంకట్, సుబ్బారావు, వంశీ, శేఖర్, తదితరులు ఉన్నారు.

రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యుడు అకాలమృతి

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యుడైన మోడెం కోటారెడ్డి గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడిగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కోవూరు మండలంలోని అనేకప్రాంతాల్లో చేపట్టారు. సౌమ్యుడిగా ఉంటూ ప్రతి ఒక్కరితో పరిచయాలు ఏర్పాటు చేసుకున్న మోడెం కోటారెడ్డి అకాల మృతి పట్ల సన్నిహితులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన మృతదేహానికి పార్టీలకతీతంగా పూలమాల వేసి నివాళులర్పించారు.

మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయి

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా సహకరించాలని జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత పిలుపునిచ్చారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

వేగూరు(కోవూరు,) సెప్టెంబరు 19 ప్రభాతవార్త : గర్భవతులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంల గురువారం పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా వారు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే వారిలో రోగనిరోధక శక్తి తగ్గి భవిష్యత్తులో పలు రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల్త ఉన్నారు.

జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలు.

కొడవలూరు సెప్టంబరు 19 ప్రభాతవార్త: వడ్డిపాలెం మరియు పాతవంగల్లు అంగన్వాడీ సెంటర్ నందు గురువారం యల్లాయపాలెం సెక్టార్ పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్‌వైజర్ వి.పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారం గురించి గర్భవతులకు, బాలింతలు తప్పనిసరిగా వివరించారు. ప్రతి రోజు పోషక విలువలతో కూడిన హారం తీసుకోవాలని దీనితో పాటు కూరల్లో అయోడిన్ (ఉప్పు) సరిపాలులో ఉండేలా చూసుకోవాలి అని సూచించారు. ఇలా చేయటం వలన గర్భవతులకు, బాలింతలకు రక్తహీనత ఉండదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డిపాలెం టీడీపీ నాయకులు నలిని, అంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి, విజయ, హెల్పర్ మరయు పాతవంగల్లు పంచాయితీ ఇన్‌చార్జ్ నలిని, అంగన్వాడీ కార్యకర్తలు మదు, వెంకటరమణమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడోత్సవాలు

మర్రిపాడు, సెప్టెంబర్19ప్రభాతవార్త: మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడోత్సవాలు ఎంతో ఉత్సాహంగా ముగిసాయి. ఈ క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన 110మంది క్రీడాకారులకు సాహో ఫౌండేషన్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంఇఒ ధనలక్ష్మి క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్న తపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, రాజేంద్రకుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యా యులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీనివాసులు సత్కరించిన బిషప్

ఉదయగిరి, సెప్టెంబర్ 19 , ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉదయగిరిలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు పదోన్నతి పై సబ్ ఇన్స్పెక్టర్గా నియమితులైన సందర్భంగా జిల్లా పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బిషప్ రెవరెండ్ ఓబులాపురం దేవ ప్రసన్నకుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ నిజాయితీ నిబద్ధత తో ఉన్నతాధికారుల సూచనల మేరకు చట్ట పరిధిలో విధులు నిర్వహించి జిల్లా అధికారుల ప్రశంసల పొందిన శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ పదవికి అన్ని విధాల అర్హుడని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించి పోలీస్ శాఖలు తనదైన గుర్తింపు పొందాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులాపురం కొండలరావు చేవూరి బాబు చేవూరి సైమన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్ ఆఫీస్ కి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత

ఉదయగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: మండల క

కంప్యూటీకరణ వలన పారదర్శకత

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : సహకార ప్రాథమిక పరపతి సంఘాల్లో ప్రస్తుతం కంప్యూటరైజేషన్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుందని, దీని వలన పూర్తిస్థాయిలో పారదర్శకత వస్తుందని ఆప్కాబ్ డీజీఎం శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘంలో గురువారం ఆయన కంప్యూటరైజేన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కోవూరు మండలంలో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం, తోటపల్లి గూడూరులో ఉన్న పేడూరు సహకార పరపతి సంఘాల్లో ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే తద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు పొందేందుకు పూర్తిస్థాయిలో అవకాశం ఉంటుందన్నారు. ఆప్కాబ్ ద్వారా సాంకేతికపరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఉన్న 80 సొసైటీలకు ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియకు సంబంధించి హార్డ్‌వేర్‌ను కేంద్ర ప్రభుత్వం 91.67 , రాష్ట్ర ప్రభుత్వం 61.11, ఆప్కాబ్ ద్వారా 1,20,630 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జిల్లాలోని అన్ని సొసైటీలకు సంబంధించిన సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసి తద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పడుగుపాడు సహకార సొసైటీకి ఆప్కాబ్ ద్వారా 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము అందజేయడం జరిగిందని, దీనిని సంబంధించి 10 శాతం 2 లక్షల రూపాయల నిధులను సొసైటీలో సోలార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆప్కాబ్ డీపీడీఎం ప్రదీప్‌రెడ్డి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఈ నెల 20 నుంచి ప్రభుత్వ సేవలపై ఇంటింటికీ అవగాహన

కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈ వంద రోజుల పాటు ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ నెల 20వ తేది నుంచి 26వ తేది వరకు మండలంలోని అన్ని సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, స్టిక్కర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు.

ప్రభాతవార్తకు స్పందన

విడవలూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : మండలంలోని ముదివర్తి గ్రామంలో చెత్తాచెదారం నిండిపోవడంతో మురికి కుంపలో ముదివర్తి కథనం బుధవారం ప్రభాతవార్తలో ప్రచురిత ్మైన ది. పంచాయితీ పరిపాలకులు అధికారులు గురు వారం స్పందించి చెత్తను తొలగించారు. దోమలు దుర్వాసన స్ప్రే చేశారు. నాయకులు, గ్రామస్తులు ప్రభాతవార్తను అభినందించారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిషప్

ఉదయగిరి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పార్లమెంటరీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బిషప్ ఓబులాపురం దేవ ప్రసన్న.ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ దేవుని కృపను బట్టి ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉదయగిరి నియోజకవర్గంలో అడుగుపెట్టిన మొదటిసారి శాసనసభ్యులుగా ఎన్నికై చరిత్ర సృష్టించిన కాకర్ల సురేష్ ఉదయగిరిని అభివృద్ధి పథకంలో నడిపించేందుకు సాయ శక్తుల కృషి చేస్తున్నారని తెలిపారు.విద్యావంతులు ఆర్థికవేత్త అభివృద్ధి పట్ల అంకితభావం ఉన్న యంగ్ డైనమిక్ లీడర్ కాకర్ల సురేష్ అని కొనియాడారు.శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాబోయే నాలుగు సంవత్సరాలలో ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపించటానికి నడుం బిగించారని ముందు తరాల నాయకులు కంటే ఉన్నతంగా అభివృద్ధిని చేసి చూపిస్తారని అన్నారు.రాజకీయాల్లో యువ కెరటం లాగా దూసుకు వచ్చి రాజకీయ విశ్లేషలకు సైతం అంతు చిక్కని చాణక్య నీతిని ప్రదర్శించి ఉదయగిరి నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొందగలిగారని అన్నారు.ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటూ అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించే యంగ్ లీడర్ కాకర్ల సురేష్ అని ఆయన అన్నారు.

హైవే పనులకు రైతులు సహకరించాలి : ఆర్‌డిఒ మధులత

సీతారామపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : సీతారామపురంలో జరుగుతున్న 544జి జాతీయ రహదారిపనులకురైతులు సహకరించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత తెలిపారు.గురువారం సీతారా మపురం మండలం పరిధిలోని నాగం పల్లి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతు గ్రీన్ ఫీల్డ్‌హై వే విజయవాడ నుండి బెంగుళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి అయితే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్లకు సహకరించాలని తెలిపారు. నిజంగా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ సహాయం తక్కువ అంది చినట్లు అనిపించినట్లు అయితే వెంటనే ఉన్నతాధికారులకు అర్జీ సమర్పిస్తు పునః పరిశీలించి సరైన నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని తెలిపారు. అనంతరం మారంరెడ్డిపల్లి గ్రామంలో ఈనాంభూమి తగాదాలను స్వయంగా పరిశీలించి తదుపరి డాక్యుమెంటరి చూపి పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం నారాయ ణమ్మపేట గ్రామంలో జాతీయ రహదారికి బ్లాస్టింగ్ కోసం పరిశీలిన చేసి అనంతరం అనుమ తులు ఇస్తామన్నారు. అనంతరం పోలంగారిపల్లి రైతులను కలిసి భూ వివాద సమస్యలు పరిష్కరి స్తామ న్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,అటవీ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

వరదబాధితులకు డికె జూనియర్ కళాశాల విద్యార్థినుల చేయూత

నెల్లూరు,సెప్టెంబరు19 ప్రభాతవార్త-విద్య : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు నగరంలోని స్థానిక డికే జూనియర్ కళాశాల విద్యార్థులను ముందుకు వచ్చారు. విద్యార్థులు అందరూ కలిసి రూ.20వేల నగదును ముఖ్య మంత్రి సహాయనిధికి విరాలంగా అందజేవారు. అలాగే దుస్తులు, నిత్యావసాలను సేకరించి విఎస్‌యూ వెస్‌చాన్సిలర్ చేతులమీదుగా బాధితులను అందజేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఆర్‌ఐఒ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతు తమ విద్యార్థులు బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావటం గర్వకారణమన్నారు. విద్యార్థులు సేకరించిన నగదు, వస్తువులు, నిత్యావసరాలను విఎస్‌యూ వైస్‌ఛాన్సిలర్ ఆధ్వర ్యంలో విజయవాడకు పంపించటం జరిగిందన్నారు. విద్యార్థులతోపాటూ కళాశాల ఉద్యోగులు కూడా ఒక్కరోజు జీతాన్ని బాధితులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం, గూండాయిజం, మత్తు పదార్థాలపై పోలీస్ ఉక్కుపాదం !

కావలిలో శాంతిభద్రతలు కల్పిస్తా !! కావలి నూతన డిఎస్పీ పి.శ్రీధర్

కావలి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త ; కావలి ప్రాంతంలో రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని అరికడుతూ మత్తుపదార్థాల విక్రయాలపై పోలీస్ ఉక్కుపాదం మోపుతుందని కావలిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ పి.శ్రీధర్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ పి.శ్రీధర్ మాట్లాడారు. కావలిలో శాంతిభద్రతలు పూర్తి స్థాయిలో కల్పిస్తానన్నారు. కావలిలో ప్రజలు ఎంతో మంచివారన్నారు. అయితే గంజాయి, మత్తుపదార్థాలు, క్రికెట్ బెట్టింగ్ లాంటి వ్యసనాలు బాగా వున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. కావలి పట్టణంలో కళాశాలలు ఎక్కువుగా వున్నాయని ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే శిక్షలు ఎలా వుంటాయో కూడా తెలియజేస్తామన్నారు. ముందుగా అవగాహన సదస్సులు పెడతామన్నారు. గంజాయి వాడకం, విక్రయాలు, మత్తు పదార్థాలకు బానిసలవుతున్న వారు, రౌడీయిజం, గూండాయిజం చేస్తున్న వారి పేర్లు గోప్యంగా తెలియజేస్తే అరికడతామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా వుంచుతామన్నారు. అందరం కావలి అభివృద్ధికి పాటుపడదామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కావలి పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిద్రించేలా చర్యలు చేపడతామన్నారు. తన పోలీస్ మార్క్ ప్రత్యేకంగా చూపిస్తామన్నారు. కావలిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా వుందన్నారు. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా రోడ్లు వెడల్పు లేవన్నారు. కావలి ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాల్టీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో యువత టు వీలర్స్‌లో హైస్పీడ్‌గా వెళ్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు.అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు చేశారు. కావలి పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో వున్న సిసి కెమెరాలను బాగు చేయిస్తామన్నారు. అలాగే కావలి పట్టణంలోని ప్రతి షాపులో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపార సంస్థల్లోకి వచ్చేవారు, వెళ్లే వారు సిసి కెమెరాలో చిత్రీకరించేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖలో అపారమైన అనుభవం.1991లో ఎస్ఐగా కడప జిల్లాలో పనిచేశానని ప్రస్తుత డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కర్నూలు ప్రాంతంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేశానన్నారు. డిఎస్పీగా రాయచోటిలో పనిచేశానన్నారు. నేడు కావలికి బదిలీ కావడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో తనకు వున్న అపార అనుభవంతో సంఘవిద్రోహ శక్తుల ఆటకట్టిస్తూ ప్రజలు సుఖంగా వుండేలా పాటుపడతానన్నారు.

డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ఆధ్యాపకులకు ధరఖాస్తు చేసుకోండి

రాపూరు,సెప్టంబరు19ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూట ర్ సబ్జెక్ట్ తాత్కాలిక పద్ధతిలోభోదించేందుకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని కళాశల ప్రిన్స్‌పాల్ ఒక ప్రకటనలో కోరారు. యం.సి.ఎ,యం.ఎస్.సీ కంప్యూటర్స్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 23వ తే ది సోమవారం కళాశాలలో నిర్వహించేమౌఖిక పరిక్ష(ఇంటర్వ్యూ)కు హాజరుకావాలన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అ ప్రకటనలో కోరారు.

విద్యుత్ శాఖ ఉద్యోగుల క్రీడలను ప్రారంభించిన సంతోష్‌రావు

నెల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం : విద్యుత్ శాఖ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ , టెన్నీస్ క్రీడలను దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ సంతోష్‌రావు జ్యోతి ప్రచారం గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్‌రావు మాట్లాడుతూ గెలుపోటములు ముఖ్యం కాదని, పోటీల్లో పాల్గొనడమే మొదటి విజయమన్నారు. అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేసిన నెల్లూరు జిల్లా ఎస్ఈ విజయన్‌కు వారి టీమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ చక్కటి ఏర్పాట్లను చేసిన ఆపరేషన్ సర్కిల్ నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజనీర్‌ని విజయన్ మరియు వారి టీమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉద్యోగస్తులు క్రీడల్లో పాల్గొనడం చాలా మంచి శుభపరిణామమని తెలిపారు. గెలుపోటములు ముఖ్యం కాదని క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం మరియు క్రీడలను తిలకించడం రెండు ముఖ్యమేనని తెలిపారు. క్రీడలు మానసికంగా ఉల్లాసానిస్తాయని తెలిపారు. క్రీడాకారుడికి ఒక ప్రత్యేక లక్షణం ఉంటుందని, వారు గెలుపును మరియు ఓటమిని రెండింటిని చూడడం జరుగుతుందని గెలిచినప్పుడు ఎలా సంతోషంగా ఉంటాడో ఓడినప్పుడు కూడా అంతే మనోధైర్యంతో విజయం వైపు అడుగులు వేస్తాడని తెలిపారు. ట్రాన్స్‌కో జెన్ కో మరియు మూడు డిస్కామ్స్ నుంచి వచ్చిన క్రీడాకారులందరికి ఆల్‌ది బెస్ట్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ డైరక్టర్ ఫైనాన్స్ (ఎఫ్ఏసీ) వై.లక్ష్మీ నరసయ్య, కృష్ణపట్నం చీఫ్ ఇంజనీర్ కే.సుధీర్‌బాబు, చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ, ఇంటర్నల్ ఆడిట్ కోట శేఖర్ రాజా ధర్మజ్ఞాని, జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్, ట్రాన్స్‌కో ఎస్ఈ బీవీ శేషారెడ్డి, జిల్లా సెక్రటరీలు శివప్రసాద్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, జిల్లాలోని అన్ని డివిజన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార్, వడివేలు జిల్లా గేమ్స్ సెక్రటరీ వేణు, నవీన్‌లు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు

కలువాయి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో మండలపరిషత్ కార్యాలయం నందు ఎపిపి ఆర్ లక్ష్మీదేవి అద్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎంపిడిఒ గోవర్ధన్ అభివృద్ధి ప్రణాళికను చదివి వినించారు.ఈ సందర్భంగా పలుశాఖ అధికారులను జడ్‌పిటిసి బులగాకులఅనీల్‌కుమార్‌రెడ్డి మండలంలో జరిగిన అభివృద్ధి పైన అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు సమస్యలపై ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు అభివృద్ధి పనులగురించి వివరించారు.ఈకార్యక్రమంలో ఎన్ఆర్‌జిఎస్ పీడి శ్రీనివాసులు, వైఎస్ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి సంబందిత అధికారులు పాల్గొన్నారు.

డిసెంబరు 14నుండి సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు

నెల్లూరు,సెప్టెంబరు19 ప్రభాతవార్త-విద్య : డిసెంబరు 14 నుండి రెండు రోజుల పాటూ జిల్లాలోని ఇందుకూరుపేటలో తమ పార్టీ 25వ జిల్లా మమాసభలను నిర్వహించనున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు.గురువారం నగరంలోని స్థానిక బాలాజీనగర్‌లోని ఆపార్టీ జిల్లా ప్రధాన కారా ్యయంలో మమాసభల వాల్‌పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతు ప్రజా ఉద్యమాలకు, అభ్యుదయ బావాలకు నిలయమైన కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరుపేటలో తమ పార్టీ 25వ జిల్లా మహాసభలను నిర్వహించనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేఖ విదానాలపై చరి ్చంచి భవిష్యత్ కార్యాలయణ ప్రణాళికలను రూపొందించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని త్రాగు,సాగునీటి సమస్యలు, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ కార్యకలాపాల కొనసాగింపు, ముదివర్తిపాలెం, ముదివర్తిల మద్య కాజ్వేనిర్మాణం, మైపాడు కు నాలుగులైన రోడ్డు నిర్మాణం, సోమశిల కెనాల్ పనులపూర్తి, మైపాడు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయటం, తది అంశాలపై చర్చించటం జరుగుతుందన్నారు. డిసెంబరు 14న భారీ ప్రదర ్శన అనంతరం సభలను ప్రారంబించనున్నామని, అందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్‌కే .మస్దాన్‌బీ, టివివి ప్రసాధ్, ఎం. మోహనరావు, మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు కోటేశ్వరరావు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన తహసిల్దారు

కలువాయి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తహసిల్దారు లీలా సంజనాకుమారి స్పందించారు. గ్రామానికి చెందిన కొందరు 150 ఏకరాల ప్రభుత్వభూమిన అక్రమించుకొని కొంత భాగం అమ్ముకుంటున్నారని గ్రామానికి చెందిన పలువురు గ్రీవెన్స్‌డేలో పిర్యాదు చేశారు.ఈమేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశానుసారం తహసిల్దారు లీలా సంజనాకుమారి భూములు సర్వే చేసేందుకు శ్రీకారం చుట్టారు.మాదన్న గారిపల్లి గ్రామంలో ఆక్రమిం చుకొని వున్న ప్రభుత్వ భూములను విఆర్ ఒజనార్దన్, గ్రామ సర్వేయర్ నవవీన్‌లు సర్వే నిర్వహి ంచారు. 556, 207, 26, 193,208,209,210,211,170,177,178,223,261,336 సర్వే నెంబర్లలలో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు సర్వే చేశారు. ఈసర్వే తుది నివేదికలను తహసిల్దారుకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన

మనుబోలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రాకేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక వీరంపల్లి రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం ఉదయం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం వికలాంగులుగా మారుతున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు రూల్స్ పాటించకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రతి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అలాగే ప్రతి రోజు ఏదొక మూల సైబర్ నేరాలు .జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపైన అవగాహన, అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. అదే సమయంలో రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగాపెరిగిపోయిందని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. ఈవ్‌టీజింగ్ రాష్ట్రంలో కనుమరుగైపోయినప్పటికి దానిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అధ్యాపకులు పాల్గొని మాట్లాడారు.

టీడీపీలోకి 14 మంది వైసీపీ కార్పొరేటర్లు

నెల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం : తెలుగుదేశం పార్టీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 14 మంది వైసీపీ కార్పొరేటర్లతో పాటు వైసీపీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముక్కాల ద్వారకా నాథ్ గురువారం అమరావతి ఉండవల్లిలో టీడీపీలో చేరారు. వీరి చేరికలకు కీలకంగా వ్యవహారించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రధాన పాత్ర పోషించారు. నెల్లూరు కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో ఇప్పటి వరకు టీడీపీ తీర్థం పుచ్చుకున్న 43 మంది వైసీపీ కార్పొరేటర్లు, నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 23 మంది, రూరల్ నియోజకవర్గ పరిధిలో 20 మంది కార్పొరేటర్లు చేరారు. నారాయణతోనే అభివృద్ధి జరుగుతుందని భావించి టీడీపీలో చేరామని కార్పొరేటర్లు చెబుతున్నారు. ఈ మేరకు గురువారం ఉదయం టీడీపీలో చేరిన వారిలో 3 వ వార్డు కార్పొరేటర్ సంక్రాంతి అశ్వని, 4వ వార్డు కార్పొరేటర్ పి.ప్రత్యూష, 5వ వార్డు కార్పొరేటర్ ఓ.రవిచంద్ర,6వ వార్డు కార్పొరేటర్ ఎం.మస్తానమ్మ, 10వ వార్డు కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 11వ వార్డు కార్పొరేటర్ గోతం అరుణ, 14వ వార్డు కార్పొరేటర్,రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి కర్తం ప్రతాప్‌రెడ్డి, 15వ వార్డు కార్పొరేటర్ జి.వెంకటేశ్వరరెడ్డి, 16వ వార్డు కార్పొరేటర్ వి.శ్రీకాంత్‌రెడ్డి, 47వ వార్డు కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ, 48వ వార్డు కార్పొరేటర్ షేక్ ఇంతియాజ్, 49వ వార్డు కార్పొరేటర్ వి.రాజేశ్వరి, 51వ వార్డు కార్పొరేటర్ కాయల సాహిత్య,54 వ వార్డు కార్పొరేటర్ సఫియా బేగం, కోఆప్షన్ మెంబరు షేక్ జమీర్‌తో పాటు వైసీపీ ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ ఉన్నారు. తామంతా టీడీపీలో చేరుతామని మంత్రి నారాయణకు వారు ఆశయించారు. ఇందుకు సముఖత వ్యక్తం చేసిన మంత్రి నారాయణ వారందరిని నారా లోకేష్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ శ్రేణులు సమన్వయంతో నెల్లూరు నగరాభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి మంత్రి నారాయణ సూచించారు. అయితే ఈ చేరికలకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కీలకంగా వ్యవహారించారు. నెల్లూరు కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో ఇప్పటి వరకు 42 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఒకరు కోఆప్షన్ సభ్యుతో కలిపి 43 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తంగా నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 23 మంది, రూరల్ నియోజకవర్గ పరిధిలో 20 మంది కార్పొరేటర్లు అధికంగా టీడీపీలో చేరారు. .

రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ని నెల్లూరు రూరల్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వారి ప్రతిమను ఆయనకు అందించారు. అనంతరం నెల్లూరు రూరల్‌కి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చర్చించారు.

ప్రజల వద్దకు పోలీస్ సేవలు - ఎస్పీ

ఆత్మకూరు, సెప్టెంబర్19ప్రభాతవార్త: జిల్లాలోని పోలీస్ సేవలను ప్రజల చెంతకు చేరడానికి ప్రయత్నా లను రూపొందిస్తున్నామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. ఆత్మకూరులోని పోలీస్‌స్టేషన్ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను , మ్యాప్‌లను , స్టేషన్ పరిధిలోని భౌగోళిక స్థితిగతులు, రిసెప్షన్ గదిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పోలీస్ యంత్రాంగం పట్ల గౌరవాన్ని పెంచడానికి పోలీసులు స్నేహ వాతావరణాన్ని చూపి ప్రజలతో మమేకం కావాలని ఆయన కోరారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో బాధ్యతలు స్వ